# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

ఉయ్యాల బల్లపై విలాసంగా ఊగుతూ కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్న ఆ మాజీ మంత్రిని చూసి ఒకప్పటి పాత నేస్తం కనకారావుకి ఆశ్చర్యం వేసింది. ఇంత ప్రశాంతంగా ఒంటరిగా అతన్ని చూసి చాలాకాలమైంది మరి.

"ఏమోయ్ నేస్తం" అనేసరికి ఉలిక్కిపడి కళ్ళు తెరిచి ప్రశాంతంగా నవ్వి కూర్చోమన్నాడు.

"ఇన్నాళ్లకు నీతో మాట్లాడే వీలు చిక్కింది. మీవాళ్లంతా మతి భ్రమించి కొందరు, ఆత్మహత్యలతో కొందరు, అనారోగ్యాలతో కొందరు సతమతమవుతుంటే నువ్వు ఏమాత్రం ఆందోళన లేకుండా హాయిగా ఏదో ప్రణాళిక రూపొందించుకుంటున్నావు" అన్నాడు.

"చావాల్సిన పని నాకేంటిరా? చచ్చేంతవరకూ కావాల్సినంత సంపాదించింది ఉంది. ఇక ప్రజా



# గుర్తు

"స్త్రీకి పెళ్లయినట్లు మంగళసూత్రాలు, మెట్టెలు చెబుతాయి. మరి మగవాడికి పెళ్లయినట్లు ఎలారా కనుక్కోవడం?" ప్రశ్నించాడు సుధాకర్.

"వెరీ సింపుల్. చొక్కామీద ఇంకు చల్లి చూడు. పెళ్లయినవారైతే 'ఫర్వాలేదులే బాబూ' అంటాడు. పెళ్లికానివారు 'అరెరె... లేడీస్ కాలేజీ మీదుగా వెళ్తున్నానే. ఇప్పుడెలాగ?' అంటూ వర్రీ అవుతాడు" నవ్వుతూ చెప్పాడు భాస్కర్.

# కాపలా

"ఆంటీ! మీ కుక్క కనిపించకుండా పోయిందిటగా. ఇప్పుడెలా? రాత్రిపూట బాగా కాపలా కాసేది ఆంటీ. ఏమాత్రం అలికిడి అయినా గయ్‌మంటూ అరిచేది. మా ఇంట్లోకి కూడా వినిపించేదండీ. మరిప్పుడు కాపలా సంగతి ఏం చేద్దామనుకుంటున్నారు?" అడిగాడు బాబు ఆంటీ పంకజాన్ని.


"మా అత్తగార్ని రమ్మని జాబు రాశాను, ఇక మాకు దిగులెందుకు?" నింపాదిగా చెప్పింది పంకజం.

# నాట్యం

"నువ్వు భరతనాట్యం నేర్చుకుంటున్నావు. ఒళ్లు అలిసేట్లు ఆడేది నువ్వు కదా. మీ ఆయనకు అభ్యంతరం ఏమిటి?"

"రాత్రి పూట నిద్ర మేలుకుని కాళ్ళు వత్తడం ఆయనకు కష్టం కదక్కా!

**-పసుపులేటి సాయిలక్ష్మి** (నెల్లూరు)




సేవ చేసే అవకాశం పోయిందే అన్నబాధ నాకు ఏనాడూ లేదు. ఏదైనా వ్యాపారమే... ధన సంపాదనే కదా ముఖ్యం. నువ్వు నా ఆప్తమిత్రుడవని చెప్తున్నా.

మా నాయకుడు ఇచ్చిన డొనేషన్ మూడొంతులు ఖర్చు పెట్టలేదురా. కూర్చుని తింటే కొండలైనా తరుగుతాయి కదా. ఆ డబ్బుతో ఏదైనా సినిమా తీస్తే ఎలా వుంటుందంటావ్?"

"ఇంకేం... మంచి ఆలోచనే వచ్చింది. త్వరలో మొదలుపెట్టేయ్."

"అదికాదురా కనకం. నువ్వే నా సలహాదారువి. భారీ నటులతో తీసేంతవాడిని కాదు. చిన్న నటులతో, తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ లాభాలొచ్చేది ప్లాన్ చేస్తే మంచిదని. నీకు ఈ విషయంలో తెల్సిన వివరాలన్నీ సేకరించు."

ఆ మాటకి పకపకా నవ్వాడు కనకారావు.

"ఏంట్రా కనకం. నేను నిజంగానే అంటున్నాను" అన్నాడు చిన్నబుచ్చుకుని.

"అందుక్కాదు నా నవ్వు. భారీ నటులు, చిన్న నటులు అంటుంటేనూ. అసలు నటులతో పనేంటిరా. హీరోకి పనికొచ్చే తింగరి వెధవలు రోడ్లపై చాలామంది దొరుకుతారులేరా" అన్నాడు అదో పెద్ద సమస్యా అన్నట్లు.

"ఛ...ఛ... రోడ్లమీద వాళ్ళు హీరోలా? నా చేతికి ముందే చిప్ప వస్తుంది. నీ సలహా ఏడ్చినట్టే వుంది" అన్నాడు విసుగ్గా.

"కాదురా నా మాట నిజం. నువ్వు రాజకీయాల్లో పడి సినిమాలు చూడడంలేదేమోగానీ ఇప్పుడంతా అలాంటి హీరోలే. అవే హిట్ అవుతున్నాయి కూడా. అందుకని ప్రత్యేకించి హీరోని బుక్ చేయడంకన్నా రోడ్లపై వెతుక్కుంటే మంచిది" అన్నాడు గీతోపదేశకుడిలా.

"బొత్తిగా అలాంటివాడైతే నటన రాదుకదా" అన్నాడు సందేహంగా.

"నటనా! వాడెంత పిచ్చిగా, ఏబ్రాసిలా వుంటే అంత మంచిది. సహజ నటుడంటారు. హీరో హీరోయిన్లు ఎంత స్పీడుగా నడుమూ, తల ఊపగలిగితే అంత మంచిది. స్టెప్పూ వగైరా సెంటిమెంట్లు లేవులే. మొహం వికారంగా ఉన్నా లాంగ్‌షాట్‌లో వీళ్ల గెంతులద్వారా కవర్ చేయవచ్చు. ఇక డైలాగులు కూడా ఎంత అస్పష్టంగా చెప్పినా అదొక స్టైలే మరి"

"ఇక ఆపరా కనకం. నువ్వన్నట్లు నేటి సినిమాల పరిస్థితి నాకంత తెలీదు. మరి హీరోయిన్ అయినా మంచివాళ్లని పెట్టాలి కదా"

"ఏ గల్లీలోనో నేవెదికి తీసుకువస్తానుగా. నువ్వేం కంగారుపడకు" అన్నాడు.

మాట్లాడితే మరింకేం ఉపన్యాసం వినాలో అని ఊరుకున్నాడు. అయినా సందేహాలెన్నో...

"కనకం! ఇంకా డాన్సుల్లో వెనుక పెద్ద ముఠా ఉండాలికదరా. ఇంకా సహాయ నటులూ వగైరా..."

"వాళ్లింకా ఈజీగా దొరుకుతారు. ఇప్పుడు టీవీ ప్రోగ్రామ్స్‌కి చాలాచోట్ల అంటే వీధుల్లో, పార్కుల్లో, కాలేజీల్లో, ఆఫీసుల్లో ఎక్కడబడితే అక్కడ వాళ్లు వీళ్ళు అనే బేధం లేకుండా గెంతుతున్నారురా. ఇక సినిమాలో అంటే అలాంటి వాళ్ళు ఉచితంగా దొరుకుతారు. పోతే... తల్లీ దండ్రీ, అత్త, మామలాంటి వాళ్ళకోసం మన ఇరుగుపొరుగువాళ్ళు, బంధువులు చాలు. వాళ్లయితే నటించే పని ఉండదు. జీవించేస్తారు నిజజీవితాల్లోనూ. అలాంటి విలన్లు అత్తమామలే కదా. చాలా ఈజీగా నటిస్తారు."

"నిజమేరా కనకం! అలా చేస్తే డబ్బు కూడా ఎక్కువ ఖర్చుకాదు. లోబడ్జెట్‌లో సినిమా తీయవచ్చు" అన్నాడు సంబరంగా ఆ మాజీ మంత్రి. అంతలోనే ఏదో గుర్తొచ్చి ఉలిక్కిపడి గాబరాగా కనకం చేయి పట్టుకున్నాడు.

"కనకం! అసలైనది మర్చిపోయినట్టున్నాం. మంచి స్టోరీ, మాటలు, పాటలూ..."

"దీనికంత కంగారెందుకు? మా ఆవిడ కథలు రాయడం నేర్చుకుంది. నాలుగైదు కథలు పత్రికల్లోనూ వచ్చాయి. రెండు మూడు నవల్సు చదివిందంటే ఓ ప్రేమ కథ రాసేస్తుంది. మాటలు అవే. వెనకవి ముందూ, ముందువి వెనుకా పెట్టొచ్చు.

ఏ కథయినా హీరో హీరోయిన్లు ఏ కాలేజీలోనో ప్రేమించుకోవడం, ఆ తరువాత ఆ పిల్ల తండ్రి బీభత్సాలు, కుట్రలు. హీరో అన్నిటినీ సహించి ఆ పిల్లని చేపట్టడం... ఎన్ని పేర్లు మార్చినా అదే ప్రేమ కథ. జనాలు చూడరన్న భయంలేదు. తింగరి హీరో అయితే కుర్రకారు మరీ పడి ఛస్తారు. వెర్రెత్తినట్లు చూస్తారు" అని మిత్రుడివైపు చూసి ఉలిక్కిపడ్డాడు.

శూన్యంలోకి చూస్తూ దివాలా తీసిన నిర్మాతలా మొహం పెట్టాడు.

"ఒరేయ్! అలా దిగులు పడకురా. నే చెప్పేవన్నీ నేటి సత్యాలురా. ఇంకా విను మరి. పాటల విషయానికొస్తే రీమేక్ సినిమాల్లాగే రీమిక్సింగ్

పాటలొచ్చాయి. ఒక పాత పాటలో కొన్ని కొత్త పదాలు కలిపేస్తే పాటవుతుంది. మెదడు అదరగొట్టే మ్యూజిక్ ఉంటే ఆ పాటలు హిట్టే. మా అమ్మాయి నేనొక ఆల్బంకి పాడతా అంటూ... అలాంటివి సొంతంగా పాడుకుంటోంది. అవి ఉపయోగించుకోవచ్చు.

ఈ రోజుల్లో సినిమాకు పాటకు సంబంధమే ఉండదు కదా. పిచ్చి గెంతులతో ఎగిరితే చాలు" అన్నాడు కనకం.

"సర్లేరా కనకం. నీ ఆలోచనలు బాగానే వున్నాయి. ఏర్పాట్లన్నీ చూడు."

"మనం సాయంత్రం అలా తిరిగొద్దాం. హీరో హీరోయిన్లు దొరకవచ్చు" అని సలహా ఇచ్చాడు.

***

కోవెల మెట్లపై కూర్చుని కొలనులోకి రాళ్లేస్తూ, చప్పట్లు కొడుతూ నవ్వుకుంటున్న ఓ పద్దెనిమిదేళ్ల చింపిరి జుట్టు పిల్లని తదేకంగా చూస్తున్నాడు కనకం.

పక్కనే వున్న మాజీ మంత్రి ఆ పిల్లవైపు కంపరంగా చూస్తూ-

"ఒరే కనకం! నీకిదేం పోయే కాలంరా. ఆ మతిమాలిన బిచ్చగత్తెనలా తినేసేలా చూస్తున్నావు" అన్నాడు చిరాగ్గా.

"చూడూ! నువ్వు కూడా బాగా చూడు. ఆ పిల్లే మన హీరోయిన్."

దబ్బున పడబోయి తమాయించుకుని "నీకేమైనా మతి భ్రమించిందా? దాని దగ్గర అసలు కండ ఉందా? కళ ఉందా? పైగా ఏదో భాషలో మాట్లాడుకుంటోంది. అది హీరోయినా?" గొంగళి పురుగును చూసిన ఫీలింగ్‌తో మొహం పెట్టాడు.

"నీకదే తెల్సుమరి. ఒరిజినల్ బ్యూటీరా. ఆ చింపిరిజుట్టు ఇప్పటి లేటెస్టు హెయిర్‌స్టైల్. విగ్ అక్కర్లేదు. ఒక నెల మంచి తిండి పెడితే కండా వస్తుంది, కళా వస్తుంది. భాష మనది కాదంటావా... అదొక సమస్యా. డబ్బింగ్ ఉండనే వుంది.

నేటి మన హీరోయిన్లకు ఎంతమందికి తెలుగు వచ్చుంటావ్? అయినా ఉత్తమ తెలుగు నటీమణి అవార్డులు వస్తున్నాయి."

"బొత్తిగా గడకర్రలా ఉందిరా కనకం" అన్నాడు ఏడుపుగొంతుతో.

"అది సమస్యా! నీవన్నీ బేజారు ఆలోచనలే. స్పాంజ్ బ్రా వాడవచ్చు. స్పాంజ్ పిరుదులు పెట్టవచ్చు. ఇవన్నీ అతికించి మేకప్ చేస్తే చాలా బావుంటుంది. అలా వికారంగా మొహం పెట్టకు. నా మాటలు వింటే బాగుపడతావు. ఇక డ్రెస్సులకు కూడా ఏ డిజైనరూ అక్కర్లేదు. రంగురంగుల బట్టలు అది చుట్టుకుంది చూసావా... ఎగుడూ దిగుడూ... అతుకుల బొంతలా.. అది పెద్ద మోడ్రన్ డ్రెస్. కాస్త మార్పులు చేర్పులతో అలా కుట్టించేయవచ్చు. ఇంకా మనకాలం నాటి రంగు వెలసిన పాత ఫాంటులన్నీ మోకాళ్ల క్రింద నుంచీ చీరేస్తే చాలు... నువ్వలా చేష్టలుడిగి నుంచుండిపోకురా నేస్తం. పద పద హీరోని కూడా వెతుకుదాం" అని ముందుకు లాక్కుపోయాడు.

వంతెన పై నుండి నదిలో దూకబోయి మరలా మనసొప్పక కమ్మీ పట్టుకుని "రక్షించండి" అంటూ వేలాడుతున్న ఆ కుర్రాడిని గమనించి ఇద్దరూ కలసి పైకి లాగారు.

ఇంటర్‌లో మార్కులు తక్కువగా వచ్చాయని అమ్మానాన్న తిడితే పారిపోయి మూడురోజులుగా తిరుగుతూ చచ్చిపోదామని దూకబోయాడు. అదీ వాడి కథ.

మాసిన గడ్డం, చింపిరి జుట్టు, నలిగిన బట్టలు... బికారిలా వున్న వాడిని చూసి-

"ఒరే కనకం! నువ్వు చెప్పిన హీరో లక్షణాలు వీడిలో కనబడుతున్నాయిరా. గమనించావా?" అన్నాడు.

"నీ బుర్ర ఇప్పటికి లైన్లో పడిందిరా. ఇక నీ పిక్చర్... కాదు కాదు లైఫే సక్సెస్" అంటుంటే ఆ కుర్రాడు వాళ్లేం మాట్లాడుకుంటున్నారో అర్థం కాక అయోమయంగా చూసాడు.

"పదరా హీరో" అని వెనుదిరిగారిద్దరూ.

దార్లో హీరోయిన్ని కూడా కలుపుకుని ఇంటి ముఖం పట్టారు.

***

మూడునెలల్లో సినిమా పూర్తి కావడం, విడుదల అవడం జరిగిపోయింది. ఎవరి నోట విన్నా ఆ పాటలే, ఆ స్టెప్పులే. మాజీగారి సినిమా సూపర్‌హిట్.

సినిమా పేరు కూడా హిట్టే 'తింగరోడూ...నేనూ...'

కనకారావు అండ్ నేస్తం మరో కొత్త సినిమా నిర్మాణం కోసం ప్లాన్ చేసుకుంటున్నారు అప్పుడే. ★



## మారిన పంథా

ఎప్పుడూ ఒకేలా ఉంటే ఏం బావుంటుంది. హొయలొలికించే రంభ తన పంథాని మార్చేసుకుంది. స్టేజ్ షోల కోసం దుబాయ్ వెళ్ళివచ్చిన రంభ అక్కడే తన అందాలకి మెరుగులు దిద్దుకుంది. చెన్నైలో ఆస్తులున్నా ఇకనుంచి తాను ముంబయ్‌లో సెటిలవ్వాలని కోరుకుంటున్నానని తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్టు భోగట్టా. ఎందుకంటే దక్షిణాదిలో పోగొట్టుకున్న ఇమేజ్‌ని ఉత్తరాదిన పొందాలని భావిస్తున్నట్టుంది. రంభ లెక్కలు ఎంతవరకూ కరెక్ట్ అవుతాయో చూద్దాం.

